

**35 రోజులకు శ్రీవారి మెయిన్ హుండీ**
**ఆదాయం రూ. 1 కోటి, 87 లక్షల, 33 వేలు.**


RNI NO:APTEL/2018/76747

# నవతరం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : శిరిగిరి వరదరాజు

NAVATARAM TELUGU DAILY




**నాడు వైసిపి పాలనలో విధ్వంసం నేడు**
**కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం**


పబ్లిషింగ్ : రాజమహేంద్రవరం సంపుటి : 11 సంచిక : 297 AP/TEL/2018/76747 శుక్రవారం 05 - 12 - 2025 పేజీలు : 04 వెల : 01 రూ..

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor


# ఓ అద్భుతంలా ఉండాలి: సీఎం


## అమరావతిని క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

**గవర్నర్ నివాసం, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణాలకు ఆమోదం**

**మౌలిక వసతుల కోసం రూ.7,380 కోట్ల నాబార్డు రుణానికి అంగీకారం**

**నీరుకొండపై తెలుగు వైభవ ప్రతీకగా భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం**

**నిర్మాణాల్లో వేగం, నాణ్యతపై రాజీ వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**



**ఆంధ్రప్రదేశ్, నవతరం :**
రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక 'క్రియేటివ్ సిటీ'గా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో నిర్మించే ప్రతి భవనం ప్రత్యేకంగా, విలక్షణంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. రాజధాని భవనాల డిజైన్ల కోసం గతంలోనే విస్తృతమైన అధ్యయనం చేశామని సీఎం గుర్తుచేశారు.

**కీలక నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్**
అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయమైన 'లోక్ భవన్' నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ భవనాన్ని రూ.169 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అదేవిధంగా, రూ.165 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. వీటితో పాటు 2024-25 వార్షిక గణాంకాల నివేదికలను కూడా అథారిటీ ఆమోదించింది. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల భారీ రుణాన్ని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని సీఆర్డీఏ అథారిటీ అంగీకారం తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని జాతీయ రహదారి-16తో అనుసంధానించే పనుల కోసం రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

**నీరుకొండపై తెలుగు వైభవం.. ఎన్టీఆర్ విగ్రహం**
తెలుగువారి ఆత్మగౌరవాన్ని, వైభవాన్ని చాటిచెప్పేలా నీరుకొండ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది కేవలం ఒక విగ్రహంగా కాకుండా, తెలుగు సంస్కృతీ

మిగతాది 2 లో...

# పరిశీలన తర్వాతే అనుమతులు

## ఎస్ఐపీబీ సమావేశంలో 31 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్

**ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించాకే అనుమతివ్వాలన్న మంత్రి లోకేశ్**

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సమర్థంగా అమలు చేయాలని సూచన**

**చింతా ఎనర్జీ, రిలయన్స్ వంటి సంస్థల నుంచి భారీ పెట్టుబడులు**

**కొత్త పరిశ్రమల ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు**



**ఆంధ్రప్రదేశ్, నవతరం :**
రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో 31 కంపెనీల పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "పరిశ్రమల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ప్రభుత్వ, కంపెనీల సమయం వృధా కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన 31 కంపెనీల ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఈ సమావేశంలో మంత్రులు

మిగతాది 2 లో...

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి

**ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే: పవన్ కల్యాణ్**

- చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం
- రాష్ట్రాభివృద్ధికి కూటమి నాయకుల ఐక్యతే మూలం అని ఉద్ఘాటన
- ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

**ఆంధ్రప్రదేశ్, నవతరం :**
కూటమిలోని మూడు పార్టీల నాయకుల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల పాటు కొనసాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



# రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం

## మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్

**జీడిమెంట్ల పారిశ్రామికవాడలో పర్యటించిన కేటీఆర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ బృందం**

**అనుముల రేవంత్ రెడ్డి కాదు.. అవినీతి కొండ అని విమర్శ**

**ఢిల్లీకి మూటలు పంపించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని వ్యాఖ్య**

**తెలంగాణ, నవతరం :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ

మిగతాది 2 లో...



# ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?

**జగన్ ప్రెస్ మీట్ ఓ డ్రామా అంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్**

**పిన్నెల్లి, జోగి రమేశ్ వంటి వారిని జగన్ వెనకేసుకొస్తున్నారని విమర్శలు**

**ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పకడ్బందీగా అమలు చేస్తోందని వెల్లడి**

**సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టీకరణ**

**ఆంధ్రప్రదేశ్, నవతరం :**
వైసీపీ అధినేత జగన్ ఇవాళ నిర్వహించిన సుదీర్ఘ మీడియా సమావేశంపై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నాలుగు గోడల మధ్య మూడు గంటల పాటు ప్రెస్ మీట్ పెట్టి జగన్ రెడ్డి ఏం సాధించారు?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు

2



# రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం

ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, అనుముల రేవంత్ రెడ్డి కాదని, ఆయన అవినీతి అనకొండ అని విమర్శించారు. కోట్లాది రూపాయల భూకుంభకోణంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, పరిశ్రమల కోసం కేటాయించాల్సిన భూములను రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అమ్మి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని ఆ సొమ్మును ఢిల్లీకి తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఢిల్లీకి నిధులు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. గజం ధర రూ.లక్షన్నర పలుకుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.4,000కే అప్పగిస్తోందని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఒకచోట, హిల్ట్ పాలసీ పేరుతో మరొకచోట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల్చివేస్తున్నారని, కానీ పెద్దవాళ్లకు మాత్రం భూములు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఓ అద్భుతంలా ఉండాలి: సీఎం

సంప్రదాయాలు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల జీవిత విశేషాలు, రాష్ట్ర వనరులను ప్రతిబింబించే ఒక చారిత్రక కట్టడంగా నిలవాలన్నారు. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉత్తమ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇది తెలుగు ప్రజలందరి ప్రాజెక్టుగా, వారి భాగస్వామ్యంతోనే నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**నిర్మాణాల్లో వేగం, నాణ్యత ముఖ్యం**

ప్రస్తుతం రాజధాని పరిధిలో 85 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ భవనాలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఆర్డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ





**పెద్ద దోర్నాల నవతరం** దోర్నాల భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల వసతి గృహమునందు బట్టు మనామణారెడ్డి కుమారుడు బట్టు రిత్విక్ రెడ్డిస్వామి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 18 మెట్ల కలశ పూజ, పడిపూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అయ్యప్ప స్వాముల చేత ఘనంగా జరిగింది.జానపాడు బుజ్జి స్వామిచే భజన, కోలాటం, విగ్నేశ్వరుడు, శివపార్వతులు, నీలంపాటి అమ్మవారు మహిళలుతదితర వేషధారణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామ సంకీర్తనలతో,పాటలతో అయ్యప్ప స్వాములు నృత్యం చేశారు.అయ్యప్ప స్వామి శరణాలతో భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల ప్రాంగణమంతమారు మోగింది. అయ్యప్ప స్వాములు శివ, భవాని స్వాములకు,భక్తులు అందరూ తీర్థ ప్రసాదము స్వీకరించి అయ్యప్ప కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా రాత్రి10 గంటలకు అయ్యప్ప,శివ,భవాని స్వాములకు,భక్తులందరికీ అల్పాహారము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బట్టు సుధాకర్ రెడ్డి,బట్టు రమణారెడ్డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామికి అభిషేకం,దత్త జయంతి ఘనంగా జరిగింది.





**పెద్ద దోర్నాల నవతరం** పెద్ద దోర్నాల మండలం దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలోదత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి అభిషేకం గురువారం ఘనంగా జరిగింది.ప్రేమ సాయి దివ్య మందిరంలో అనఘ మాత సమేత, దత్తాత్రేయ స్వామి అష్ట పుత్రసహిత కలిశా ఆరాధన దత్త హోమం కార్యక్రమాలు మోహిత్ శర్మ వేదమంత్రాలతోఘనంగా నిర్వహించారు.దత్తాత్రేయ స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంతమంది దంపతులు దత్త హోమం ఘనంగా నిర్వహించారు.యడపల్లి గ్రామ వాస్తవ్యులు పొందుగుల బాలి రెడ్డి ధర్మపత్ని వెంకటరమణ దంపతులు దత్త జయంతి సందర్భంగా బాబాకు నూతన వస్త్రాలు సమర్పించారు. హైదరాబాద్ వాస్తవ్యులు హరిబాబ,గుప్త దాతలు దత్తాత్రేయ జయంతి సందర్భంగా దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోదోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరం ప్రెసిడెంట్ మేడా లక్ష్మీ ప్రసన్న కార్యదర్శి ఒంటేరు వెంకటరమణ టేజరర్ పెరుమాళ్ళ రామారావు బొచ్చు వీరారెడ్డి ఎన్ నారాయణ ఎం మల్లికార్జున ఎన్ రవికుమార్ పర్చూరు.శ్రీను దేవస్థానంకమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశీలన తర్వాతే అనుమతులు

టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పాల్గొనగా, మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్‌గా హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**ఎస్ఐపీబీ ఆమోదించిన కంపెనీల వివరాలు**

మొత్తంగా ఇప్పటి వరకు 13 సార్లు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా 7,62,148 ఉద్యోగాలు రానున్నాయి. గురువారం జరిగిన 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలను అందుకోనున్న ఆరు కంపెనీలతో సహా మొత్తంగా 31 కంపెనీలకు ఆమోదం లభించింది. ఆమోదం పొందిన కంపెనీలు... పెట్టుబడులు... ఉద్యోగాల వివరాలివే...

చింతా ఎనర్జీ- రూ.8,500 కోట్లు-5800 ఉద్యోగాలు
గనేకో త్రీ ఎనర్జీ- రూ.2,140 కోట్లు-1000 ఉద్యోగాలు
శ్రేష్ట రెన్యూవబుల్స్- రూ.70 కోట్లు-339 ఉద్యోగాలు
క్యూపై ఇండియా- రూ.47 కోట్లు-9 ఉద్యోగాలు
క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్- రూ.15 కోట్లు-30 ఉద్యోగాలు
క్యూక్షైర్ వాయన్స్ క్వాంటం ల్యాబ్స్- రూ.14 కోట్లు-5-12 ఉద్యోగాలు
సైబ్రా నెక్స్- రూ.10 కోట్లు-10-15 ఉద్యోగాలు
క్యూ బీట్స్- రూ.37 కోట్లు-40 ఉద్యోగాలు
ఐనటల్లా ఏఐ థెరా ప్యూటిక్స్- రూ.6 కోట్లు-40 ఉద్యోగాలు
ఫార్టీటూ42 టెక్నాలజీ ఇన్నోవేషన్స్- రూ.9 కోట్లు-5-8 ఉద్యోగాలు
సిఫ్సా టెక్ ఇండియా- రూ.1140 కోట్లు-1251 ఉద్యోగాలు
శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్- రూ.62 కోట్లు -500 ఉద్యోగాలు
ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం- రూ.30 కోట్లు-600 ఉద్యోగాలు
నాట్రెల్ టెక్నాలజీస్- రూ.50.67 కోట్లు-567 ఉద్యోగాలు
పీవీఆర్ హస్పటాలిటీస్- రూ.225 కోట్లు-1230 ఉద్యోగాలు
మెగ్లాన్ లీజర్స్- రూ.348 కోట్లు-1700 ఉద్యోగాలు
యాగంటి ఎస్టేట్స్- రూ.61 కోట్లు-250 ఉద్యోగాలు
నాందీ హోటల్స్- రూ.150 కోట్లు-222 ఉద్యోగాలు
రిలయెన్స్ కన్స్యూమర్ ప్రొడెక్ట్స్- రూ.1622 కోట్లు-1200 ఉద్యోగాలు
రామాయపట్నం కార్గో రెసిప్షన్ టెర్మినల్- రూ.1615 కోట్లు-1300 ఉద్యోగాలు
సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్- రూ.45 కోట్లు-300 ఉద్యోగాలు
టీజీవీ ఎస్ఆర్ఏఏసీ- రూ.1,216 కోట్లు-400 ఉద్యోగాలు
శ్రీ వెంకటేశ్వర బయోటెక్- రూ.122 కోట్లు-184 ఉద్యోగాలు
ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్- రూ.182 కోట్లు-415 ఉద్యోగాలు
జీయట్ ఎనర్జీస్- రూ.305 కోట్లు-300 ఉద్యోగాలు
రామన్ సింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్క్- రూ.141 కోట్లు-600 ఉద్యోగాలు
గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్- రూ.320 కోట్లు-700 ఉద్యోగాలు
మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్- రూ.343 కోట్లు-355 ఉద్యోగాలు
విరూపాక్ష ఆర్గానిక్స్- రూ.1225 కోట్లు-1500 ఉద్యోగాలు
రాముకా గ్లోబల్ ఎకో వర్క్స్- రూ.193 కోట్లు-426 ఉద్యోగాలు
మాస్ ఫ్యాబ్రిక్ పార్క్- రూ.200 కోట్లు-35000 ఉద్యోగాలు

# ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?



సంతోషంగా ఉంటే ఓర్వలేక, బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో వచ్చి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతుంటే జగన్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "ఆయనకు సంబంధించిన నాలుగు ఛానళ్లను పెట్టుకుని హంగామా చేస్తున్నారు. అందరు జర్నలిస్టులను పిలిచి, వారు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకుంటున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి నరరూప రాక్షసుడిని దేవతామూర్తిగా, జోగి రమేశ్ లాంటి వారిని గొప్ప వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారా? తిరుమల పరకామణిలో స్వామివారి హుండీ కొట్టేసిన వారిని వెనకేసుకొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు" అని మండిపడ్డారు. మహిళలపై దాడులు చేసిన వారిని, గంజాయి సరఫరా చేసే వైసీపీ నాయకులను జగన్ సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినా జగన్‌కు సిగ్గురావడం లేదని, ఆయన నైజాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. "2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో అధికారం చేపట్టింది. వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకెళుతుంటే, సూపర్ సిక్స్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. "64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ చేశాం. 'అన్నదాత సుఖీభవ' రెండో విడత కింద రూ.6310 కోట్లు అందించాం. 'దీపం-2' పథకం ద్వారా రూ.2104 కోట్లతో 2.5 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశాం" అని తెలిపారు. మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, 16,397 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నిర్వహించడం వంటివి తమ ప్రభుత్వ విజయాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని, తుఫాన్ నష్టానికి హెక్టార్‌కు రూ.25 వేలు అందిస్తున్నామని అన్నారు. "ఇవన్నీ ప్యాలెస్‌లలో కూర్చుంటే కనిపించవు జగన్ రెడ్డీ. మద్యం ద్వారా రూ.3,500 కోట్లు అవినీతికి పాల్పడిన మీరు మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే



నాయకుల మధ్య చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్‌లు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అలాగే, కూటమి ప్రభుత్వానికి ఇంతటి ప్రజాబలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తేలేకపోతే మన పదవులన్నీ నిష్ప్రయోజనమే" అని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పుల కోసమే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ప్రారంభించామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని గుర్తుచేశారు. "ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు పదోన్నతి విలువ తెలుసు. అందుకే ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**

కూటమిలోని మూడు పార్టీలకు విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ... రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు అనే ఉమ్మడి లక్ష్యంతో అందరం ఒక గొడుగు కిందకు చేరామని పవన్ అన్నారు. "మన మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, కమ్యూనికేషన్ గ్యాప్‌లు సహజం. కూర్చుని మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. చిన్నగా మొదలైన మన కూటమి, ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో బలమైన శక్తిగా నిలిచింది. మన ఐక్యత వల్లే నామినేటెడ్ పదవులు ఇవ్వగలుగుతున్నాం. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు శ్రమిస్తే రాష్ట్రానికి సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

**పదవి బాధ్యత, అలంకారం కాదు**

గత ప్రభుత్వ పాలనను ప్రస్తావిస్తూ, "శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికింది కేవలం 10 శాతం సంపదే. దాని విలువే వేల కోట్లు ఉంటే, ఇక దొరకని సంపద విలువ ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇలాంటి అవినీతిని అరికట్టి, బలహీనుల గొంతుకగా మనం నిలవాలి" అని పిలుపునిచ్చారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునే ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వబోమని గత పాలకులు బెదిరించారని, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేయాలని చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లోనూ జనసేన కార్యకర్తలు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని అభినందించారు. "సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే జనసేన లక్ష్యం. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని గౌరవిస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'స్వచ్ఛరథాల'ను పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తెప్పించిన ఈ వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి 4వ వార్డు మంగమారిపేటలో కోటి సంతకాలు కార్యక్రమం లో సిరమ్మ.




**భీమిలి నియోజక వర్గం** ఈ రోజు భీమిలి నియోజకవర్గం, భీమిలి 4వార్డు , మంగమారి పేటలో డి. కొండబాబు మరియు వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు భీమిలి నియోజకవర్గం పాల్ రమణ ఆధ్వర్యంలో జరుగు కోటి సంతకాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త గౌ %ఱఱ% నీ %ఱఱ% శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తన తండ్రి గారి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో పాల్గొనడం జరిగింది....!.. నవతరం: భీమిలి:ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య , వైద్యం ప్రజలకనీస హక్కు అని , ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని అన్నారు. మెడికల్ కాలేజీలకు వ్యతి రేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు, కార్య కర్తలు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో చీపురుపల్లిసేవా కమిటీ అధ్వర్యంలో చిన్న శ్రీను దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు.



**నవతరం చీపురుపల్లి:** ఈ రోజు ఉభయ ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త గౌ %ఱఱ% నీ %ఱఱ% శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా తన కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ సౌజన్యం తో చీపురుపల్లి లో ఆసుపత్రికి వచ్చే ఆశ్రితులకు చీపురుపల్లి సేవా కమిటీసభ్యులు అధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ గావించారు.

## నెల్లూరు లో క్లౌడ్ బరెస్ట్....!..



**నవతరం: నెల్లూరు...** 12.40 నుండి 1.10లోపుఒక్కసారిగా అకాలఅతి భారీ వర్షం......!.. ఎటుచూసినా నీరే....!. రోడ్ల మీద అత్యంత ప్రమాదకరంగా నీరు....!.. సముద్రం తలపిస్తున్న రోడ్లు, ఇళ్ళు ఒక్క సారిగా మెరుపులు ఉరుములు తో ఎప్పుడూ చూడని విపత్తు చూస్తున్న నెల్లూరు ప్రజలు కాస్తా ఓర్పు తో ఉండకుండా అలాగే కొందరు ప్రాణాలతో చెలగాటం. కాల వైపరీత్యము లేక ప్రకృతి సహకరించకమానవులపైకన్నుఎర్ర చేసిందా అన్న విధముగా ఉన్నది నేటి పరిస్థితులు..... ఒకపక్క ప్రకృతి వైపరీత్యాలు....!.. మరోపక్క రైతుకు గిట్టుబాటు ధర లేక విలువల లాడు తున్నారు.... పాలకుల నిర్లక్ష్యం....!.. ఇదే అదునుగా దళారుల దోపిడీ....!.. ఆకాశాన్ని తాకుతున్న నిత్య వసరాలు.....!.. ఈ సంవత్సరమునుపెన్నడూలేని విధముగా ప్రకృతి విలయతాండం....!.. ఏదేమైనా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నేడు కష్ట కాలముగా ఉన్నది....!.. ఈ పరిస్థితుల నుండి అన్ని ప్రాంతాల ప్రజ లు చేరుకొని ముందుకు సాగాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారముగ బాధ్యతగా పూర్తిస్థాయిలో సహకరించాలి, ఆ సిద్ధం అన్ని సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వాలు సహకరిస్తాయి.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ప్రతిభను కనుపరచిన శ్రీ చైతన్య విద్యార్థులు




**(నవతరం - రావులపాలెం)** రావులపాలెం – రిలయన్స్ ధీరుభాయి అంబానీ డిస్టిక్ లెవెల్ క్విజ్ పోటీల్లో రావులపాలెం కి చెందిన కె.గ్రీష్మ, ఎన్.దీక్షిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో 3వ స్థానాన్ని సాధించారు. ఈ ఇద్దరు విద్యార్థులు, క్విజ్ పోటీలో వారికి ఉన్న జ్ఞాన నైపుణ్యంతో అద్భుత ప్రతిభను కనుపరచి ఆత్మవిశ్వాసంతో పోటీలో పాల్గొని జిల్లా స్థాయిలో మూడవ స్తానం సంపాదించారు. ఇంతటి గొప్ప ప్రతిభను కనుపరచిన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యతులో వీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చైతన్య స్కూల్ రీజినల్ ఇంచార్జి నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్ అభినందిచారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జి వైఎస్.ఎన్ మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇంచార్జి కుమారి, ప్రీ ప్రైమరీ ఇంచార్జి రాజేశ్వరి, ఉపాధ్యాయ బృదం పాల్గొన్నారు.

# “ఖబర్దార్ చంద్రబాబు నీ ప్రభుత్వాన్నిగద్దెదింపుతాం

- మాజీ మంత్రి డా. సాకేశైలజానాథ్ హెచ్చరిక....!...
- అనంతపురం జిల్లాలో రోడ్డెక్కిన అరటి రైతులు......!





**నవతరం: అనంతపురం:** గిట్టుబాటు ధర పెంచాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణుల ధర్నా......!. జేఎన్టీయూ నుంచి కలెక్టరేట్ వరకూ రైతులు అరటి గెల్లలతో భారీ ర్యాలీ.చంద్రబాబు సర్కార్‌పై తీవ్ర వ్యతిరేక నినాదాలు.....!.. గిట్టుబాటు ధర ఇవ్వకపోతే అనంతపురం జిల్లాలోని నలుమూలలను మొత్తం దిబ్బంధం చేస్తాం” అని శైలజానాథ్ హెచ్చరిక......!.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు” అంటూ విమర్శ. రైతుల కడుపుపై కొడుతున్న చంద్రబాబు సర్కార్.” రైతులు పండించిన అరటి పంటను వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేసి న్యాయం చేయాలి” అంటూ డిమాండ్.కేజీ రెండు రూపాయలకు అరటి పండు అమ్ముకోవాల్సి వస్తోంది%ౌ% ఇది రైతుల జీవితం పోయినట్లే” అంటూ ఆవేదన. రైతుల కడుపు కేకలు చంద్రబాబుకు వినిపించట్లా?” అని ప్రశ్న. చంద్రబాబు నాయుడు చేతుల ప్రభుత్వం కాదు%ౌ% మాటల ప్రభుత్వం మాత్రమే” అంటూ విమర్శ. రైతుల పక్షాన ఆలోచించే బుర్ర లేదు చంద్రబాబుకు%ౌ% కొనుగోలు చేస్తామని చెబుతారు కానీ సహాయం చేయలేని పరిస్థితి.కూటమి ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించదు%ౌ% ‘వ్యవసాయం దండగ’ అని మాట్లాడిన చంద్రబాబు రైతుల సమస్యల్ని పట్టించుకోవడం లేదు.”అబద్ధాలతో చంద్రబాబు పరిపాలన సాగుతోంది%ౌ% ఇక ఇలా సాగనివ్వం” అంటూ రైతుల పక్షాన హెచ్చరిక. దాదాపు 2.5 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. అందులో కనీసం రూ.10,000 కోట్లు రైతులకు ఇవ్వండి” అంటూ డిమాండ్. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు ఎలా న్యాయం చేశారో ఆయనను చూసి నేర్చుకోండి” అంటూ హితవు. చంద్రబాబు ప్రభుత్వం అసమర్థం%ౌ% రైతులపై నిర్లక్ష్యమే” అంటూ తీవ్ర విమర్శలు. “రైతులు పండించిన పంట గొర్రెలకు వేయాల్సిన పరిస్థితి వచ్చింది%ౌ% ఒకసారి రైతు కడుపుకోత చూడండి చంద్రబాబు” అంటూ ఆగ్రహం. “జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో నేరుగా పంట కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేసింది%ౌ% మీరు కూడా రైతుల పంట కొనండి” అంటూ డిమాండ్.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు “సొంత శాఖ పట్టదు%ౌ% రైతుల సమస్యలు పట్టవు%ౌ% అవసరం ఉన్నప్పుడు మాత్రమే బయటికి వస్తారు” అంటూ విమర్శ. “మొద్దు నిద్ర మాని రైతుల ధరలు పెంచి న్యాయం చేయండి” అంటూ మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ డిమాండ్. అనంతరం కలెక్టరేట్‌లో జరుగుతున్న గ్రీవెన్స్‌లో కలెక్టర్ ఓఆనంద్‌కు రైతులగిట్టుబాటుధరలుపెంచాలని వినతిపత్రంఅందజేత..

# సంస్కృతమంటే అపారమైన ప్రీతిరాజభాషగా ప్రతిపాదించిన అంబేద్కర్

- రాజ్యాంగ రూపశిల్పి ,దళితుల ఆశాజ్యోతి బీఆర్.అంబేద్కర్ కు సంస్కృతం అంటే అపారమైన ప్రీతి ఉండేది
- అస్పృశ్యత కారణంగా సంస్కృత పండితులు ఆయనకు నేర్పడానికి నిరాకరించారు

**నవతరం : విజయవాడ:** సంస్కృత గ్రంథాలను అధ్యయనం చేయడం ద్వారా భారతీయ ప్రాచీన విజ్ఞానం ఆపోసన పట్టాలని భావించారు.ఆయన చదవని శాస్త్రాలు,విద్య లేదంటే అతిశయోక్తి లేదు. సంస్కృతం మీద ఉన్న అభిమానంతో మనదేశంలో రాజభాష ఏది ఉండాలని చర్చకు వచ్చినప్పుడు సంస్కృతమే సరైన భాష అని ప్రతిపాదించారు.ఆయన ప్రతిపాదించిన విషయం 1949 సెప్టెంబర్ 11వతేదీ ది హిందూ,స్టేట్స్ మాన్ తో సహా ప్రముఖ పత్రికలలో వార్త ప్రచురితమైనది. అంబేద్కర్ సంస్కృతం పట్టుదలగా నేర్చుకున్నారు.సంవిధానసభలో పండిత లక్ష్మీకాంత మైత్ర తో సంస్కృతంలో మాట్లాడేవారు. రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం,న్యాయం అంశాలు చేర్చడం ద్వారా భారతీయులందరూ చట్టం ముందు అందరూ సమానమేనని ప్రతిపాదించిన రాజ్యాంగవేత్త బీ ఆర్ అంబేద్కర్.అలాగే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి విద్యే ఆయుధమని బోధించారు.విద్య,ఉద్యోగాల్లో వారికి ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించడం అంబేద్కర్ ఆలోచనగా భావిస్తారు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరాని వాడుగా పుట్టి ఉంటే “ స్వరాజ్యం నా జన్మ హక్కు” అనేవాడు కాదు.’ అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మహక్కు ‘అనేవాడు అన్న అంబేద్కర్. ఆయన అసలు పేరు భీం రావు రాంజీ అంబేద్కర్. చిన్నతనం నుంచి ఆయన వర్ణవివక్ష, అస్పృశ్యత స్వయంగా అనుభవించాడు.భారత్ లో దళితుల అభ్యున్నతికి జీవితకాలం పోరాడిన యోధుడు. అంటరానితనం, కులనిర్మూలన కోసం కృషి చేసిన సంఘసంస్కర్త. నేడు ప్రతి దళితుడు ఆరాధించే ఆదర్శమూర్తి. అంబేద్కర్ భారతరాజ్యాంగం ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా పని చేసారు. 1927లో శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న అంబేద్కర్ పీష్వాల సామ్రాజ్య పతనం కేవలం అస్పృశ్యత పాటించడమే నని వ్యాఖ్యానించిడం విశేషం. అంటరానివారుగా భావిస్తున్న కులాలవారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేసి ఆయా వృత్తులు చేస్తున్నారని,వారిని ఇతర వర్ణాలవారు గౌరవించడం వారి ధర్మమన్నారు.అంబేద్కర్ స్వతంత్ర్య భారత్ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి.1930,31,32 లలో లండన్లో బ్రిటీష్ వారు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యారు.రెండో సమావేశం లో గాంధీ పాల్గొన్నారు.ఈ సమావేశంలో వీరి మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి.దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని అంబేద్కర్ డిమాండ్ చేయగా హిందూ సమాజం విచ్ఛన్నమవుతుందని గాంధీ వ్యతిరేకించారు.ఏకాభిప్రాయం కుదరక గాంధీ సమావేశం నుంచి బయటకు వచ్చారు.గాంధీ, అంబేద్కర్ మధ్య పూనా ఒప్పందం జరిగింది.తర్వాత గాంధీ ‘హరిజన్ సేవక్ సమాజ్’ ఏర్పాటు చేసి అస్పృశ్యత నివారణ కు కృషి చేశారు.అంబేద్కరు ను గాంధీ భాగస్వామి చేసారు.మిగతా కాంగ్రెస్ నాయకులు సహకరించకపోవడంతో అంబేద్కర్ బయటకు వచ్చి ‘షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్’ ఏర్పాటు చేసి దళితులను సమీకరించారు. స్వాతంత్ర్యం తరువాత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా అంబేద్కర్



నియామకం జరిగింది.భారత రాజ్యాంగం అత్యంత ప్రామాణికం కావడం వెనుక అంబేద్కర్ కృషి ఉంది. 56ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదాకబీర్ ను వివాహం చేసుకున్నారు. మొదటిభార్య రమాబాయి 1935లో మృతి చెందింది. 1956లో ఐదులక్షల మందితో బౌద్ధమతం స్వీకరించారు. గాంధీతో విభేదించినా మతం మారదల్చుకున్నప్పుడు భారత సంస్కృతి లో భాగమైన బౌద్ధాన్ని ఎన్నుకున్నానని చెప్పడం ఆయన దేశభక్తి,భారతీయత పట్ల అభిమానం చాటుతున్నది.1990లో భారతరత్న అత్యున్నత పురస్కారం మరణానంతరం లభించింది.భారత్ లోని ఆరుగురి మేధావుల్లో అంబేద్కర్ ఒకరిని బ్రిటన్ రచయిత నికోలస్ ప్రశంసించాడు.బాంబేలో బీఏ పూర్తిచేసి లండన్లో ఎం.ఏబీఎమ్మెస్సీ:పీ.హెచ్.డీ :డీ.ఎస్.సీ’:బారిష్టర్‌బీఎల్‌ఎల్.డీబీడీ.లిట్ చదివారు. 1891ఏప్రిల్ 14న ఇప్పటి మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో రాంజీ,భీమాభాయిలకు 14వ సంతానంగా జన్మించారు. 9 మంది చనిపోగా ఇద్దరు అక్కలు,ఇద్దరు అన్నలు మిగిలారు.మహారాష్ట్ర రత్నగిరిజిల్లా వాడాలోని మరాఠీ మహర్ కులానికి చెందినవారు.ఇతని తండ్రి బ్రిటీష్ ఆర్మీ లో సుబేదార్ గా పనిచేసారు.ఆరేళ్ల వయస్సులో ఆర్థిక కారణాలతో తల్లి భీమాబాయి మరణించింది. బరోడా మహారాజు ఇచ్చిన విద్యార్థి వేతనంతో బీఏ పరిక్ష లో ఉత్తీర్ణత సాధించారు.విదేశాల నుంచి డాక్టర్ అంబేద్కర్ గా 1917లో స్వదేశం వచ్చారు.అప్పటికి ఆయనకు 27ఏళ్లు.ఒక దళితుడు అంత గొప్ప పేరు సంపాదించుకోవడం అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కలిగించింది. మహారాజు శాయోజీరావు సంస్థానం లో సైనిక కార్యదర్శి గా పనిచేసారు. కొల్హాపూర్ మహారాజు సహాయంతో ‘మూకనాయక్’ పత్రిక కు సంపాదకత్వం వహించారు. మహారాజు సహాయంతో విదేశాలకు వెళ్లి మరిన్ని ఉన్నత విద్యలు అభ్యసించి తిరిగి వచ్చాడు.1936లో అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ స్థాపించారు.1937ఎన్నికల్లో ఆ పార్టీ 14 స్థానాలు గెలుచుకుంది.ఆయన యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్ పుస్తకం కులవ్యవస్థ ను తీవ్రంగా విమర్శించింది.దళితులు భారతీయ ముస్లింల కంటే కాంగ్రెస్ విధానాల వల్ల అణచివేయబడ్డారని విమర్శించారు. విభజనను సమర్థించారు.1951 సెప్టెంబర్ 27న హిందూ కోడ్ బిల్లు పార్లమెంటులో ఓడిపోవడంతో కేంద్ర న్యాయశాఖ మంత్రి గా రాజీనామా చేసారు.1952లో ఉత్తర బొంబాయి నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయారు.1954 భండారా ఉపఎన్నికలలో కూడా పరాజయం పొందారు.అనారోగ్యంతో 1956 డిసెంబర్ 6వ తేదీ మరణించారు.ఆయన మరణించి 69 ఏళ్లు గడిచినా అంబేద్కరిజం భారత్లో సజీవంగా ఉంది. దళితుల అభ్యున్నతికి కలలు కన్నారు.నేడు దళితులు సాంఘికంగా,రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడం ఆయన పోరాటం ఫలితమే. దళితులు ఆయన చూపిన దారిలో నడవడం నిజమైన నివాళి. రాజ్యాంగ నిర్మాత,దళిత బంధువుగా ఏప్రిల్ 14వతేదీ భారత్ లో అంబేద్కర్ జయంతి జరుపుకుంటారు. ‘జైభీం’ అనే నినాదంతో ఆయన చిరస్మణీయులైనారు.

యం.వి.రామారావు,8074129668



# టెక్కలి కొత్త జిల్లా గా ఏర్పాటు చేయాలని గురునాథ్ యాదవ్ డిమాండ్.

- ఇప్పటికే టెక్కలి దీర్ఘ కాలముగా డివిజన్ కేంద్రం
- జిల్లా ఆసుపత్రి పీజీ సెంటర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఉన్నాయి.
- నేటి ప్రభుత్వ విధానం ప్రకారం శ్రీకాకుళమునువిడదీసి రెండు జిల్లాలు చేస్తే టెక్కలి కొత్తగా ఏర్పడి జిల్లాకు అను కూలమైనదే



**నవతరం: టెక్కలి:** తెలంగాణ రాష్ట్రము విడబడిపోయిన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ 13 జిల్లాలతో మిగిలిపోయింది... ఆ తర్వాత ను శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు 13 జిల్లాలను 26 జిల్లాలుగా ఏర్పాటు చేశారు... అలాగే కొన్ని కొత్త డివిజన్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది... ఈ విషయం అంతా మన రాష్ట్ర ప్రజలకు తెలిసిందే.... ఇప్పుడు 2024లో కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత ను.... చంద్రబాబు నాయుడు గారు మళ్లీ కొన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తారని చేయబోతున్నారని పేపర్లో టీవీలలో సోషల్ మీడియా మాధ్యమాలలో మనం చూస్తూ ఉన్నాం... అయితే కూటమి ప్రభుత్వము కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడానికి అనేక కారణాలు కావచ్చు... అప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినప్పుడు తెలుగుదేశం నాయకులకు అనుకూలంగా ఏర్పాటు కాలేదనో... లేకపోతే ఇప్పుడు ఇంకా కొన్ని కొత్త డిమాండ్లు జిల్లాల కోసం వచ్చి ఉండవచ్చు... ఇవే కాకుండా కొన్ని ఇతర ఇతర కారణాలు కూడా కొత్త జిల్లాల ఏర్పాటు చేయడానికి కారణం కావచ్చును... ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం కొత్త జిల్లాలో ఏర్పాటు చేస్తామని,... అలాగే శ్రీకాకుళం జిల్లా కూడా రెండు జిల్లాలుగా ఏర్పాటు చేస్తామన్న విషయం కూడా మనం పేపర్ లో చదివాము, చూసాం చూసాం కూడా... ఒకవేళ శ్రీకాకుళం జిల్లాని విడదీయకుండా ఒకటిగా ఉంటే ఏమీ పరవాలేదు... విడదీస్తే టెక్కలి జిల్లాగా ఏర్పాటు చేయాలని టెక్కలి నియోజకవర్గం టెక్కలి డివిజన్ ప్రజలు పార్టీలకు అతీతంగా కోరుకుంటున్నారని ప్రభుత్వం గమనించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న... కొత్త జిల్లాగా టెక్కలి ఏర్పాటు చేయాలని, టెక్కలికి మాత్రమే కొత్త జిల్లాగా ఏర్పాటు అయ్యే అర్హత అన్ని అంగుళాలు ఉన్నాయని ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలని ప్రజా సంఘాల తరఫున వైఎస్ఆర్ పార్టీ తరఫున కోరుతూ ఉన్నాం... టెక్కలి కి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయడానికి అనేక అర్హతలు ఉన్నాయి :- జిల్లాకు సరిపడే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సరిపడు స్థలాలు ఉన్నాయి, టెక్కలికి జిల్లా హాస్పిటల్ రెడీగా ఉంది, టెక్కల్లో గవర్నమెంట్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఆల్రెడీ ఉంది, విశాఖపట్నంలో గంగవరం పోర్టు ఉంటే.... టెక్కలిలో మూలపేట ఇంటర్నేషనల్ పూర్ ట్రస్ట్ ఉంది, టెక్కలి జంక్షన్ నౌపడ రైల్వే స్టేషన్ అందుబాటులో ఉంది, నౌపడ మీదుగా టెక్కలి గుండా రాయగడకి రైల్వే లైను ఆల్రెడీ నడుస్తుంది, అలాగే అనేక గ్రానైట్స్ ఫ్యాక్టరీలు ఉప్పు గల్లీలు పక్షులు పర్యాటక కేంద్రాలు తేనెల పురంలో ఉన్నాయి, ఈ ప్రపంచంలో ఉన్న అత్యంత పెద్ద శివలింగం ఎండల మల్లికార్జున స్వామి ఆలయం టెక్కలి మండలం రాయవలసిలో కొలువుతీరి ఉన్నది, అలాగే... టెక్కలి పంచాయతీ చింతామణి గ్రామంలో ఉన్నటువంటి కోటలో అప్పటి టెక్కలి రాజులు పర్లాకిమిడి రోజులు ఒరిస్సా రాజులు ఎండాకాలంలో వచ్చి శాదగిరేవారు తల దాచుకుండేవారు అంతటి చరిత్ర కలిగిన టెక్కలికి అన్ని అర్హతలు కొత్త జిల్లాగా ఏర్పడడానికి ఉన్నాయని ప్రభుత్వము గుర్తించి టెక్కలి మాత్రమే కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్.... అలాగే టెక్కలి ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నారు ఎంపీ కేంద్ర మంత్రిగా ఉన్నారు . ఇరువురు టెక్కలి నియోజకవర్గానికి చెందినవారు కాబట్టి టెక్కలిని కొత్త జిల్లాగా ఏర్పాటు చేయడానికి మీ వంతు ప్రయత్నం చేసి సహకరించాలని అచ్చి నాయుడు గారిని అలాగే రామ్మోహన్ రెడ్డి గారినిమీ వంతు ప్రయత్నం చేసి సహకరించాలని అచ్చి నాయుడు గారిని అలాగే రామ్మోహన్ రెడ్డి గారిని ప్రజాసంకల్ తరఫున కోరుతూ ఉన్నాం......... ముఖ్యంగా టెక్కలి కాకుండా అటు సైడ్ లో ఎక్కడైనా జిల్లా ఏర్పడితే దానివలన రాష్ట్రంకి ప్రమాదం పొంచి ఉంటుందని... ఒరిస్సా కి దగ్గరలో ఉన్న పలాస ఇచ్ఛాఫరాల్లో జిల్లా ఏర్పడితే అక్కడ ఒరిస్సా పబ్లిక్ డామినేషన్ చాలా ఎక్కువగా ఉంటుంది.... భవిష్యత్తులో ఇప్పటిలాటి కేంద్ర ప్రభుత్వాలు ఏవైనా పరిస్థితులు అనుకూలించకపోతే ఈ కొత్తగా ఏర్పాటు అయిన జిల్లా అవుట్ సైడ్ అయితే వాటిని భవిష్యత్తులో ఒరిస్సా డామినేషన్తో ఒరిస్సా రాష్ట్రంలో కలిసే కలిపేసే ప్రమాదం ఉందని ఈ టెక్నికల్ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వము చంద్రబాబు నాయుడు గారు మేధావి వర్గము అందరూ గమనించాలని ఈ సందర్భంగా కోరుతూ ఉన్నాం... ఒకవేళ పొరపాటున టెక్కలి కొత్త జిల్లా కాకుండా ఏదైనా తప్పిదం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదని... ధర్నాలు దీక్షలు రాస్తారోకోలతో ఉద్యమాలు చేసిన సరే టెక్కలి కొత్త జిల్లాగా ఏర్పాటు చేసుకుంటామని అందుకు టెక్కలి నియోజకవర్గం ప్రజలు మరియు టెక్కలి డివిజన్ ప్రజలంతా ఏకదాటగా సిద్ధం కావాలని ఇది ఏ ఒక్కదో విషయం కాదని టెక్కలి డివిజన్లో ఉన్నటువంటి ప్రతి ఒక్క యువకులు ప్రతి ఒక్క పౌరులు కూడా దీనికి సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తా ఉన్నాం ఇట్లు గురునాథ్ యాదవ్.... వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి విభాగం.... మరియు... రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు... టెక్కలి టౌన్ టెక్కలి మండలం, టెక్కలి నియోజకవర్గం... 9949791044..


# ప్రజల ఆకాంక్షల మేరకు పలాస ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి



**( పలాస)** రాష్ట్ర విభజన అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతూ, వెనుకబడిన ప్రాంతమైన పలాసను జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేసి ప్రతిపాదన ఉందంటూ, సూత్రప్రాయంగా తెలియజేసిన తర్వాత పలాస జిల్లా లేదంటూ కూటమి సర్కార్ చేసిన ప్రకటన పలాస ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్లు అయిందని ప్రముఖ సామాజికవేత్త , న్యాయవాది దువ్వాడ శ్రీధర్ ( బాబా) నేతృత్వంలో పలు ప్రజా సంఘాలనాయకులు,న్యాయవాదులు, వైద్యులు, జర్నలిస్టులు, ఇతర మేధావి వర్గం ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం పలాస లోని గాలి మేడ వద్ద ' పలాసను జిల్లా కేంద్రం' గా ప్రభుత్వం ప్రకటించాలంటూ ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేపీసీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ ( బాబా) మాట్లాడుతూ, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం లో కొంతకాలం అంతకుముందు ఒడిస్సా రాష్ట్ర పాలకుల పాలన, ఆంధ్ర రాష్ట్ర పాలకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తరువాత విభజన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పాలకులు పరిపాలించిన గాని శ్రీకాకుళం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా, వలసల అడ్డాగా ముద్రపడిన పలాస ప్రాంతం స్వాతంత్ర్యం సిద్ధించి 7 దశాబ్దాలు గడిచిన గాని ఎటువంటి స్వాతంత్ర ఫలాలకు నోచుకోకుండా ఎంతో వెనుక బాటు తనంతో పాటు జరుగు బాటుతనం లేక ఇక్కడ ప్రజల జీవన ప్రమాణాలు అట్టడుగునా ఉన్న తీరు చూస్తే ఆందోళన కలిగిస్తుందన్నారు. స్వాతంత్రం రాకముందు బర్మా ( మయన్మార్ ) రాజధాని రంగూన్ వలస వెళ్లిన పరిస్థితి ఇక్కడ ఉండేదని, తర్వాత తీవ్ర కరువు కాటకాలు వల్ల భిలాయ్, అండమాన్ వంటి ప్రాంతాలకు ఈ ప్రాంత ప్రజలు వలసలు పోవడం పరిపాటయిందన్నారు. నేడు కూడా దేశంలో ఇతర ప్రాంతాలతో పాటు విదేశాలకు కూడా ఇచ్చాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గ ప్రజలు స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక వలసలు పోవడం జరుగుతుందని దువ్వాడ శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశాల భావంతో రాజకీయాలకు అతీతంగా వెనుకబాటుకు గురైన నాలుగు నియోజకవర్గాలకు అనువైన ప్రాంతమైన పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన కోరారు. జేపీసీ కో కన్వీనర్ డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు మాట్లాడుతూ, వాస్తవానికి ఒకప్పుడు కటక్ సమీపంలో మహానది నుంచి పిఠాపురం సమీపంలో గోదావరి నది వరకు ఉన్న ప్రాంతం కళింగ సీమగా ఉండేదని, పరిపాలన సౌలభ్యం కోసం అనేకమార్లు కళింగ సీమ ముక్కలు ముక్కలుగా విడగొట్టడం జరిగిందని, ఎన్నో దశాబ్దాల నుంచి ఇక్కడ ప్రజానీకం తమ సొంత ప్రాంతం అస్థిరత్వం కాపాడుకునే ప్రయత్నంలో పలాసను జిల్లా కేంద్రంగా చేయాలన్న ఆకాంక్ష ప్రతి కలింగే సీమ పౌరుడు లో ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే పరిపాలన సౌలభ్యం అంటూ కలింగసీమను ఆంధ్రీకరించారని, కళింగ సీమ విస్తీర్ణం చాలా పెద్దదని, అయితే తక్కువ విస్తీర్ణం కలిగిన ఆంధ్ర ప్రాంతం లో విలీనం చేసిన తర్వాత కళింగ సీమ ఉనికి కనుమరుగైందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు పోరాటాలు కొత్త కాదని, పూర్వకాలంలో అశోకుడు దండయాత్ర చేస్తే విరోచితంగా కళింగ సీమలో ప్రజలంతా యుద్ధంలో తీవ్రంగా పోరాటం చేశారని, అలాగే స్వాతంత్ర ఫలాలు అందరికీ అందకుండా పెత్తందారులు దోచుకుంటే, వారికి బుద్ధి చెప్పేందుకు వామపక్ష తీవ్రవాదం ఇక్కడ విస్తరించిందని, మందస జమీందారీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానంపై కూడా స్థానిక ప్రజలు పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. అలాగే సోంపేటలో, సంతబొమ్మాళి లో నెలకొల్పాలనుకున్న థర్మల్ ప్లాంట్లకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడి తరిమికొట్టిన చరిత్ర ఈ గడ్డకు ఉందన్నారు. విద్య, వైద్య, పారిశ్రామికంగా వెనకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కేంద్రంగా పలాస ప్రకటించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ రౌండ్ సమావేశంలో ప్రముఖ న్యాయవాది వరిస హరిప్రసాద్ మాట్లాడుతూ.. పలాస ను జిల్లా కేంద్రంగా చేసేందుకు అన్ని మౌలికంగా వసతులు ఇక్కడ ఉన్నాయని, పలాస లో పెద్ద రైల్వే స్టేషన్, ఆర్డీవో కార్యాలయం, ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి, పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, 300కు పైగా జీడిపప్పు పరిశ్రమలు , జాతీయ రహదారి సౌకర్యం, పలాసలో ఆర్టీసీ డిపో, సమీపంలో మూలపేట పోర్ట్, మరి కొన్ని విద్యాసంస్థలు ఈ ప్రాంతంలో ఉన్నాయని ఆయన వివరించారు. మరో న్యాయవాది కామేశ్వర పట్నాయక్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల స్వప్నమైన పలాసను జిల్లా కేంద్రంగా చేయాలన్న ఆకాంక్షను ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, అందుకు శాంతియుతంగానే ఇక్కడ ప్రజలు ఉద్యమిస్తారని , అంతేకాక పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు క్షేత్రస్థాయిలో స్వచ్ఛందంగా ప్రజలు వివిధ రూపాలలో తమ నిరసనను తెలియజేస్తారని ఆయన సుతిమెత్తగా హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బోనెల గోపాల్, మజ్జి పున్నయ్య, ఎల్ వి చలం. వంకల మాధవరావు, కుమార్ నాయక్, రోనంకి వెంకటరమణ, దువ్వాడ నవీన్ చౌదరి, మద్దెల రామారావు, కె. వినోద్, మహారాణా, మండపాక నర్సింగరావు, జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ, శేఖర్, రవి, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చెముడులంక గ్రామదేవత జాతర, తీర్థమహోత్సవం






**(నవతరం- ఆలమూరు)** ఆలమూరు - ఆలమూరు మండలం చెముడులంక జాతీయ రహదారి చెంతన వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ ఏడాది జాతర చాలా వినూత్నంగా నిర్వహించారు. ప్రతిఏటా రాత్రి 9 గంటలకు ప్రారంభమై తెల్లవారే వరకు ఈ జాతర సాగేది. ఇలా చేయడం వల్ల రాత్రి సమయంలో శాంతిభద్రతల సమస్య తలెత్తి పోలీసులకు కూడా తలకి మించిన భారంగా మారుతుంది. మద్యం సేవించిన యువకులు వేరే ప్రాంతాల నుంచి ఈ జాతర్లో చొరబడి అల్లర్లు సృష్టించడం తో గతేడాది పోలీసులు లాఠీచార్జ్ కూడా చేశారు. అలాగే రాత్రంతా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆలయ కమిటీ వారికి కష్టంగా మారింది. అంతేకాక అర్ధరాత్రి సమయంలో గ్రామంలో జాతర తిరుగుతుంటే బయటకు వచ్చి చూసేవాళు కూడా అంతగా ఉండుటలేదు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ వారు బుధవారం మధ్యాహ్నామే జాతర ప్రారంభించి రాత్రి పది గంటలకు ముగించారు. గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఈ జాతర ఎంతో వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణ మండపం వద్ద నిర్వహించిన బాణా సంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే గురువారం అమ్మవారి తీర్థ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, స్థానిక ఎస్సై జి నరేష్ లు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవం

## పాల్గొన్న బండారు సంజీవ్, బండారు శ్రీనివాస్.



**(నవతరం - కొత్తపేట)** కొత్తపేట - పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధులు రూ.22లక్షలతో నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాన్ని గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చే ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన అంశం అని ఈ సందర్భంగా బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.







*Printed by SIRIGIRI VARADARAJU and Published by SIRIGIRI VARADARAJU on behalf of SIRIGIRI VARADARAJU,and Printed at: Kanthi Publications, Door No:2-504/1,Adityanagar colony,Arasavalli, Srikakulam, Andhra Pradesh State,532401, India,Printed and Published and Owned by SIRIGIRI VARADARAJU Door No:18-11-12/1,Krishnanagar, Rajamahendravaram,East Godavari*